# శృతి తప్పని రాగం

## ముచ్చర్ల రజనీ శకుంతల

ప్రతి ఆదివారం నాకు బీచ్‌కి వెళ్ళడం అలవాటు అందమైన చల్లని సాయంత్రాలు సముద్రపు ఒడ్డున కూర్చొని కెరటాలని గమనిస్తూంటే ఎంత టైమ్ గడిచిందీ తెలీదు

ఉద్యోగరీత్యా విశాఖపట్నం వచ్చి ఆర్నెల్లయింది. ముందులో తల్లినీ, తండ్రిని వదిలివచ్చినందుకు చాలా బాధగా ఉండేది రాను రాను అలవాటు పడ్డాను. పైగా ఇప్పుడు తనకి ఏలూరు ట్రాన్స్‌ఫర్ ఇచ్చినా వెళ్ళాలంటే బాధపడేలా ఉన్నాడు తను. కారణం యిష్టమైన బీచ్ ఏలూరులో లేదు గనుక

బీచ్‌కి వచ్చినప్పుడల్లా ఒకేరాయి దగ్గర కూర్చోవడం అలవాటు. అలవాటుగా అటువైపు నడవసాగాను.

"బాబూ పల్లీలు కటమంటారా ?" ఎదురు వస్తున్న పల్లిల తాత అడిగాడు తినాలనిపించకపోయినా అర్ధ రూపాయివి కట్టమన్నాను. ముసలివాడు ఎంతమందికి అమ్మితే ఆ రోజుకి అతని ఇంట్లో గడుస్తుంది. పాపం అనిపించింది ఆ తాతని చూడగానే

"తీసుకో బాబూ !" పొట్లాం అందించాడు. వణుకుతున్న అతని చేతిలో అర్ధరూపాయి బిళ్ళ ఉంచాను

ముందుకి నడిచాడు తాత నేను వెళ్ళి ఎప్పటిలా కూర్చొని పల్లీల పొట్లం విప్పాను.

సముద్రాన్ని చూస్తూ మధ్యమధ్యలో వచ్చే పోయే జంటల్ని గమనిస్తున్నాను

ఒడ్డున కూర్చొని, ఆకాశం సముద్రం కలిసినట్టుగా ఉండేచోట ఎర్రని సూర్యుడు అస్తమిస్తున్నట్టుగా కనిపిస్తున్న ఆ దృశ్యం కన్నులవిందుగా ఉంది మనసు ఏదో లోకాలకి తేలిపోతున్నట్లు అనిపిస్తూంది

మైమరచి ఆ దృశ్యాన్ని చూస్తున్న నాకు నా ముందు నవ్వులు వినిపించాయి యధాలాపంగా అటు తిప్పాను నా చూపులు.

ఎవరో జంట ! కొత్త జంటలా ఉంది. లోకంలో ఆనందం అంతా తమదే అన్నట్లుగా తుళ్ళుతూ నవ్వుతున్నారు ఒకరి చేతిలో ఒకరి చేయి వాళ్ళని చూడగానే నా ఆలోచనలు పెళ్ళి వైపు మళ్ళాయి

"ఉద్యోగంలో స్థిరపడ్డావు కదా ! పెళ్ళి చేసుకో" అని రోజూ బ్యాంక్‌లో కొలీగ్స్ గోల పెడుతూనే ఉన్నారు నిజానికి నాకూ తొందరగానే ఉంది పెళ్ళిచేసుకుని హాయిగా సంసారం సాగించాలని. ప్రస్తుతం తల్లిదండ్రులూ, నేనూ పిల్లచూపుల వేటలోనే ఉన్నాం. ఏలూరు వెళ్ళినప్పుడల్లా చూడ్డం. లేదా ఇక్కడ వైజాగ్‌లో ఏమన్నా ఉన్నాయని తెలిస్తే వెళ్ళి చూసి వస్తున్నాను

రూమ్‌లో ఒంటరిగా ఉంటూ, హోటల్‌లో భోజనం చెయ్యడం నాకూ బాధగానే ఉంటోంది ఆలోచిస్తూనే పల్లీలు తింటున్న నేను పొట్లాంలో చేయి పెడితే చేతికి ఏమీ తగల్లేదు అయిపోయాయన్న మాట కాగితం పారేయబోతున్న నేను యధాలాపంగా పేపర్ వైపు చూశాను. ముత్యాలాంటి అక్షరాలు

కుతూహలంగా చదవసాగాను.

డియర్ కృష్ణా.

ఇలా వ్రాయడం తప్పో, ఒప్పో తెలీదు నాకు. తప్పయితే మన్నించండి మీరు ఆ ఇంట్లో దిగినప్పటినుండి మిమ్మల్ని గమనిస్తున్నాను మొదటి చూపులోనే నచ్చారు నాకు రాను రాను మీరంటే ఎంతో అనురాగం పెంచుకున్నాను. మీరు ఊ అంటే ఆ అనురాగాన్ని మీతో పంచుకుంటాను. నిజానికి మీరు లేనిదే బ్రతుకలేనని పిస్తోంది ప్రతిక్షణం గుర్తొస్తారు ఉదయం నుండి రాత్రి నిద్ర పట్టేవరకూ కొన్ని లక్షల సార్లు కావచ్చు రాత్రులు సన్నజాజి పందిరి కింద మడతమంచం వేసుకొని జాబిల్లిని చూస్తూ మిమ్మల్ని తల్చుకుంటూ పడుకుంటూంటే కమ్మని కలలెన్నో వస్తున్నాయి. నా కలలన్నీ నిజం కావాలంటే మీ నుండి నేను కోరుకున్న జవాబు రావాలి నాకు. దయచేసి కాదనకుండా ఉంటారని ఆశిస్తాను ఒకవేళ కాదంటే నాకు ఆత్మహత్యే శరణ్యం.

మీకు నా ఎడ్రస్ ఇస్తున్నా, తప్పక వ్రాయండి వెంటనే

ఇట్లు

మీది' కావాలనుకుంటున్న జ్యోతి

నా ఎడ్రస్ :

వి. జ్యోతి.

కేరాఫ్ విశ్వనాధం

డోర్ నెం. 22-58, లలితానగర్,

విశాఖ

అంతవరకే ఉంది ఆ పేపర్ మరోసారి చదివాను ఆ ఉత్తరాన్ని

ఆ అమ్మాయి ఎవరోగాని ప్రేమలేఖని చాలా తియ్యగా వ్రాసింది. అతనెంత అదృష్టవంతుడు. మనం మెచ్చే అమ్మాయి కంటే మనల్ని మెచ్చే అమ్మాయిని చేసుకుంటే మగవాని జీవితం హాయిగా ఉంటుందని నాకో నమ్మకం. నాకే గనుక ఇలాంటి అవకాశం వస్తే వదిలిపెట్టను.

మరోసారి చదివాను ఉత్తరాన్ని, నాకు మహా కుతూహలంగా ఉంది ఈ ఉత్తరానికి నేనే ఇంతగా ఇంప్రెస్ అయిపోతున్నాను మరి నిజంగా ఈ లెటర్‌ని అందుకున్న ఆ కృష్ణ ఎలా ఫీల్ అయ్యాడో మరి. నాకు ఆ తరువాత ఆ అమ్మాయికీ అతనికీ పెళ్ళయిందా అన్నది తెలుసుకోవాలని మహా కుతూహలంగా ఉంది ఆ ఉత్తరం రాసిన డేట్ మీద పడ్డాయి నా కళ్ళు అంటే ఆ డేట్‌ని బట్టి చూస్తే ఈ లెటర్ వ్రాసి అప్పటికే వారం అయింది ఆ అమ్మాయికి రిప్లయ్ వెళ్ళి ఉండవచ్చు అనుకున్నాను

ఆ అమ్మాయి ఎవరోగానీ ప్రేమలేఖని చాలా తియ్యగా వ్రాసింది. అతనెంత అదృష్టవంతుడు. మనం మెచ్చే అమ్మాయికంటే మనల్ని మెచ్చే అమ్మాయిని చేసుకుంటే మగవాడి జీవితం హాయిగా ఉంటుందని నా నమ్మకం.



కాని...
ఒకే ఒక సందేహం వచ్చింది నాకు.
ఈ పేపరిని పల్లీలవాడు పొట్లాం కట్టి ఇచ్చాడు అంటే ఆ కృష్ణ ఈ ప్రేమలేఖని అంత కేర్‌లెస్‌గా ఎలా పారేశాడు? ఒకవేళ ఆ అబ్బాయికి ఇష్టం లేదా? లేక ఆ అమ్మాయే ధైర్యం చాలక కృష్ణకి పోస్ట్ చెయ్యలేదా?" నాలో ఏ సంగతీ తెలుసుకోవాలన్న కోరిక పెరిగిపోతోంది.

ఇంత చక్కని ప్రేమలేఖని జీవితాంతం పదిలంగా దాచుకోవలసిన ఈ ప్రేమలేఖ ఇలా ప కి రాకుండా పోవడానికి కారణం ఏమిటి?

అసలు ఈ కాగితం ఆ పల్లీల వాడికి ఎలా వచ్చిందో! అడిగితే... అనిపించింది. చుట్టూ చూశాను అతనికోసం కనుచూపు మేరలో కనపడలేదు. టైమ్ చాలా అయింది అప్పటికే. రూమ్‌కి పోదాం అని లేచాను. ఒడ్డున నడుస్తూ ఆ తాత కనిపిస్తాడేమోనని ఆశగా వెతుకుతున్నాను. బస్‌స్టాప్‌వరకూ ఓపిగ్గా చూశాను. ఊహూ కనిపించనే లేదు ముసలివాడు కదా!

తల్లి కోసమో కొద్దో ఉంటేగానే వెళ్ళిపోయి ఉంటాడు అనిపించింది

అవ్యమనస్కంగానే ఇంటికి చేరుకున్నాను ఆ పేపర్‌ని మా ఇంట వదలంగా నా పంట్లాం జేబులో దాచుకున్నాను. రాత్రి నిద్రపట్టేవరకూ అదే ఆలోచిస్తూ పడుకున్నాను.

* * *

ఇది జరిగిన మూడో రోజు కాబోలు. ఏదో బ్యాంకు పని మీద లలితానగర్ బ్రాంచికి వెళ్ళవలసి వచ్చింది పని అయిపోయాక బస్‌స్టాప్‌లో నిలబడ్డాను. నాకు హఠాత్తుగా పేపరులో జ్యోతి గుర్తొచ్చింది

ఈ ఆలోచన వచ్చిన క్షణమే లలితానగర్‌లో ఓ వీధి వైపు నడిచాను వరుసగా డోర్ నంబర్లు చూసుకుంటూ వెళ్ళసాగాను. పదిహేను నిముషాల తర్వాత కొరికిన దా ఇల్లు వెతక్కగా దొరికింది ఇల్లు ముందు కొన్ని పూల మొక్కలు. చిన్నదిగా హాయిగా ఉంది ఆ ఇల్లు. గేటు తెరచి లోపలికి నడిచాను. ఎలా మొదలు పెట్టాలా, ఏమని అడగాలా అని ఆత్రంగా ఉంది. నవ్వేరు కదా! ఇలా నా వంక చూసి ధైర్యం తెచ్చుకుంటూ ఇంటి బయట తచ్చాడుతున్న నాకు చెప్పలేనంత సిగ్గు అనిపించింది పెద్ద తాళం కప్పసి చూడగానే.

నిరాశగా వెనక్కి తిరిగాను.

* * *

రోజులు మార్పులేకుండా గడిచిపోతున్నాయి. ఓ రోజు నేను బ్యాంకి నుండి వచ్చేసరికి మా నాన్నగారి స్నేహితుడు సూమ్ బయట అరుగు మీద కూర్చొని నా కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు

నన్ను చూడగానే లేస్తూ... "హమ్మయ్య వచ్చావా రవీ! అరగంట నుండి చూస్తున్నా నీ కోసం. అయిదున్నరకే బేంక్ నుండి వచ్చేస్తావని మీ నాన్న చెప్పాడు" ఆప్యాయతకి కారణం ఇక డైరెక్టుగా అడుగుతూ!

"కాస్త ఇన్‌లేట్ అయిందండీ!" అన్నాను తాళం తీస్తూ

"కూర్చోండి నాన్న. అమ్మా బావున్నారా?" అన్నాడు ఫేన్ వేస్తూ

"ఆ! బాగానే ఉన్నారు. నేను కాస్త బిజినెస్ పని మీద వస్తూంటే మీ నాన్నని కలిశాను ఏమనుకున్నా నీకు చెప్పమంటాడేమోనని! ఇదిగో మీ అమ్మ, ఈ కారప్పూస, సున్నుండలు ఇవ్వమంది. అయినా రవీ! ఇంకా ఎన్నాళ్ళు బాబూ నీకీ ఇబ్బంది?" ఆప్యాయంగా అన్నాడాయన.

"ఏం చెయ్యనండీ! ఇప్పట్లో ట్రాన్స్‌ఫర్ అయ్యే అవకాశం కూడా లేదు!" బాధగా అన్నాను.

"అందుకే నీకీ బాధలు తప్పాలంటే ఓ మంచి అమ్మాయిని చూసి త్వరగా పెళ్ళి చేసుకో! ఆ అన్నట్లు మీ నాన్న ఈ వూళ్ళో ఓ పెళ్ళి సంబంధం ఉందని చెప్పాడు వాళ్ళ ఇంటి అడ్రస్ నీకిమ్మని చెప్పాడు నీకు వీలు చేసుకుని వెళ్ళి పిల్లని చూసిరమ్మన్నాడు వెళ్ళేముందు వాళ్ళకి ఫోన్ చేసి వెళ్ళు నువ్వు వలావా అని చెప్పు మీ నాన్న వాళ్ళకి లెటర్ రాస్తాడట! అమ్మాయి నచ్చితే మీ నాన్న వచ్చి మాట్లాడతానన్నాడు"



అర్థం

"ఓ దేశంలో పిచ్చి పట్టిన ప్రజలు ఎక్కువగా వున్నారంటే అర్థం ఏమిటి?" అడిగాడు రాము సోమూని.

"ఆ దేశంలో ప్రతి ఇంటికి ఓ టీవీ వున్నదని..." అన్నాడు సోము

-కె. వి. సత్యనారాయణమూర్తి (కొండసముద్రం

అంటూ తన జేబులో ఉన్న పర్సు తీసి అడ్రస్ కాగితం అందించాడు నాకాయన

ఆ పేపర్‌ని కేలండర్‌కి పిన్‌తో గుచ్చి పెట్టాను

* * *

వెలరోజులు గడిచిపోయినా నాకు వెళ్ళడానికి తీరిక దొరకనే లేదు నాన్నగారి దగ్గర నుండి రెండు లెటర్స్ వచ్చాయి కూడా 'పిల్ల చదువుకుని ఉద్యోగం చేస్తోందట. బావుంటుందట! త్వరగా ఏ సంగతీ తేలిస్తే మంచిది' అని వ్రాశారు

ఆ రోజు ఆదివారం. లేట్‌గా లేవచ్చు అనుకున్న నాకు కాలింగ్ మధూ రాకతో ఉదయాన్నే లేవక తప్పలేదు

"ఏరా! ఇంత ఉదయాన్నే వచ్చావు వెధవ వూళ్ళో లేదా?" అన్నాను నవ్వుతూ

"కరెక్ట్ గెస్సింగ్‌రా ఇది పుట్టింటికి వెళ్ళింది. ఏం తోచక నీ దగ్గరికి వచ్చేశాను" అన్నాడు మధు.

నాకు పెళ్ళి సంబంధం గుర్తొచ్చింది మధూ వస్తే తోడుగా ఉన్నట్లు ఉంటుంది అనుకుని అడిగాను మధుని 'వస్తావా?' అని

హుషారుగా ఒప్పుకున్నాడు వాడు

"ఎందుకురా అంత సరదా!" అన్నాను.

"నీకు తెలీదురా! పెళ్ళిచూపులకు వెళ్ళడం అంటే నాకు చాలా ఇష్టం వాళ్ళు మనల్ని ఎంత మర్యాద చేస్తారని! కమ్మటి టిఫిన్లు పెడతారు కూడా భలే హాయిగా ఉంటుందిలే!" అన్నాడు

నవ్వాను వాడి అభిప్రాయానికి

ఆ అడ్రస్ కాగితం వాడికి ఇస్తూ "ముందుగా మనం వస్తున్నాం అని ఫోన్ చేసి చెప్పరా వాళ్ళకి" అన్నాను

"ఒకే" అన్నాడు మధు

60 వ పేజీ చూడండి!

నెమ్మది — -ప్రసాద్





## వర్ణన

"మీ ఇంట్లో నగలు పట్టుకెళ్ళిన దొంగ ఎలా వుంటాడు ?" అడిగాడు ఎస్సై, రచయిత్రి రాణిని.

"ఉషోదయంలో మంచులో తడిసిన మల్లె పువ్వులా వుంటాడు." అంది రచయిత్రి రాణి.

- జి. శ.శి. బాబు (హైదరాబాద్

(64 వ పేజీ తరువాయి)

పదకొండు గంటలకి రమ్మని చెప్పాం. ఆయన అప్పటివరకూ మాటలతో గడిపి పదకొండు గంటలకి బయలుదేరాం.

ఇంటి దోర్ నెంబర్ సరిచూసి ఆటోవాడు కరెక్ట్‌గా ఆపాడు. ఆటోవాడికి డబ్బులిస్తున్న నాకు, 'ఇదివరకు ఎప్పుడో వచ్చానే' అని అనిపించ సాగింది. కాని ఎప్పుడొచ్చిందీ గుర్తు రావటం లేదు

"ఒరే! పెళ్ళికూతురు తండ్రి అనుకుంటా! గుమ్మంలోనే నిలబడి మనకోసం చూస్తున్నాడు" మధు మెల్లగా చెప్పాడు గేటు తెరుస్తూ

నేను ఆ ఇంటివైపు పరీక్షగా చూశాను. రెండు రోజుల్లో గర్తొచ్చింది తనకి బీచ్‌లో లెటర్ దొరికింది. తను కుతూహలంగా ఇంటికి రావడం అ... లెటర్‌లో అమ్మాయి పేరు... పేరు... ఆం! జ్యోతి... జ్యోతికదూ! కొంపదీసి ఆ అమ్మాయి ఈ పెళ్ళికూతురు ఒక్కరే కాదుకదా! నేను గబుక్కున పంట్లాం జేబులోనుండి నాన్నగారు పంపిన ఎడ్రస్ కాగితం తీసి చూశాను. బాగా గుర్తొచ్చింది. ఆ ఎడ్రసే ఇది కూడా! ఇంటిదగ్గరే గమనిస్తే అసలింత దూరం వచ్చేవాడే కాదు తను

ఇక ఇదంతా గుర్తొచ్చాక ముందుకు నడవలేక పోయాను. నేను ఆలోచిస్తూ నిలబడ్డం గమనించి నట్టున్నాడాయన

"రండి బాబూ" అని అతనే ముందుకు వస్తూ పిలిచాడు

వెనక్కి తిరిగి వెళ్ళిపోవాలనుకున్నా తప్పదని లోపలికి నడిచాను మధుమాత్రం హుషారుగా అంతా గమనిస్తున్నాడు వాడికేం తెలియదుకదా!

వరండా దాటాక చిన్న హాలులా ఉంది అక్కడ కూర్చున్నాం

ఆయన తన పేరు, ఎక్కడ పని చేస్తున్నదీ అన్నీ చెబుతున్నారు మధు "నన్ను పరిచయం చేశాడు ఆయన నాతో "మీ నాన్నగారు లెటర్ రాశారుబాబూ! ఇలా వీలుచూసుకుని మా అమ్మాయిని చూస్తారని. మీ ఎడ్రస్‌గానీ ఏదీ ఇవ్వకపోవడం వలన నాకు కలవడానికి వీలు లేకపోయింది" ఆయన మర్యాదగా మాట్లాడసాగారు

నాకు భరించలేని టెన్షన్‌గా ఉంది ఇప్పుడు నా ముందుకువచ్చే అమ్మాయి జ్యోతే అయితే...

అన్యమనస్కంగానే ఆయన అడిగే ప్రశ్నలకి సమాధానాలు చెప్పసాగేను.

పదిహేను నిమిషాలు గడిచాక లోపలనుండి "ఏమండీ!" అన్న పిలుపు వచ్చింది. ఆయన లోపలికి వెళ్ళారు. ఆయన అలా వెళ్ళగానే, "ఒరే రవీ! ఇల్లూ అదీ బాగానే ఉంది నీట్‌గా. అమ్మాయిని సరిగా చూడు. ప్రశ్నలన్నీ నేనే అడిగేస్తాలే భయపడకు" నాకు అభయమిచ్చాడు

ఆ అమ్మాయి అతి మెల్లగా నడుచుకుంటూ వచ్చింది తండ్రివెనక మాట్లాడుకుంటున్న మేం నిశ్శబ్దంగా అయ్యాం.

ఆ అమ్మాయి నాజూగ్గా, సన్నగా, పొడుగ్గా ఉంది. సింపుల్‌గా వున్న లైట్ గ్రీన్ కలర్ ఆర్గండీ చీరలో వున్న ఆ అమ్మాయి మొదట చూపులోనే నాకు చాలా నచ్చింది. కాని మనసులో ఆ 'ఉత్తరం' మెదులుతూంది.

అడగనే అడిగాడు మధు

"మీ పేరు"

"జ్యోతి" కాస్త తలెత్తి అంది

నాకు చెప్పలేని నీరసం ముంచుకొచ్చింది ఆపైన ఇంకేం వినిపించలేదు అన్నీ మధే మాట్లాడుతున్నాడు. వాళ్ళు పెట్టిన టిఫిన్స్ మరింత నచ్చాయి మధుకి

*

తిరిగి వచ్చేస్తూండే మధు అన్నాడు "అమ్మాయి నాకు అన్నివిధాల నచ్చిందిరా! నీకూ తగిన ఈడు. జోడు కూడా బాగానే ఉంటుంది పైగా సైల్‌లో జాబ్ చేస్తోందట! ఈ రోజుల్లో భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్థులయితే హాయిగా బ్రతకొచ్చు"

నేను నిశ్శబ్దంగా ఉండిపోయాను. అసలు సంగతి వాడితో చెప్పదల్చుకోలేదు

కృష్ణని ప్రేమించి మరొకరిముందిలా పెళ్ళిచూపులకు ఎందుకు వచ్చిందో డైరక్టుగా ఆ అమ్మాయినే అడగదలచుకున్నాను. పెళ్ళి ఒకరితో, ప్రేమ ఒకరితోనా?

ఆ అమ్మాయి మీద చెప్పలేనంత కసిగా ఉంది నాకు ఆఫీస్ కెళ్ళి ఏ సంగతీ తేల్చుకోవాలని నిర్ణయించుకున్నాను.

పైగా ఏ మూలో నాకు కృష్ణ ఆ ప్రేమలేఖ చూసి చలించలేకపోయాడా అని అనుమానంగా కూడా ఉంది.


అసలు సంగతి డైరెక్టుగా అడిగి తేల్చుకోవాలనుకున్నాను.

* * *

"జ్యోతిగార్ని ఒకసారి పిలుస్తారా?" నుంచుని మాట్లాడుతున్న ఒకాయన దగ్గరికి వెళ్ళి అడిగాను.

"ఒక్కక్షణం ఉండండి" లోపలికి వెళ్ళాడతను నేను బీచ్‌లో దొరికిన ఆ ఉత్తరాన్ని

తగ్గింది - పండరినాథ్



జేబులో ఉంచుకున్నానే అదో ఇదో తేల్చుకో
వాలనుకొని

ఎంతో అన్న కుతూహలంతో ఇంటికి వస్తున్న ఆ లేసు మూరం ముందే గుర్తుపట్టాను మళ్ళీ అగ్గలంటి చీరలోనే ఉంది.

"అబ్బ! ఈ ఉత్తరానికి ఈ అమ్మాయికి సంబంధం లేకపోతే ఎంత బావుణ్ణు" అనుకున్నాను ఒక్కసారి

దగ్గరగా వచ్చిన జ్యోతి "మీరా!" అంది ఆశ్చర్యంగా నన్ను చూస్తూ

"ఆ! నేనే! గుర్తున్నానా" అన్నాను ఎంత తగ్గించుకున్నా నా గొంతులో కోపం తొంగి చూస్తోంది

"ఊఁ! సిగ్గుపడుతున్నట్లుగా అంది. కానీ ఆ కళ్ళల్లో బెదురు ఉంది 'ఇలా ఆఫీసులో పెద్దలకు తెలియకుండా కలుసుకోవడం మర్యాదా!' అన్న భావం ఆమె కళ్ళల్లో మెదులుతూంది.

"మీతో మాట్లాడాలి" అన్నాను కాస్త నవ్వు తెచ్చి పెట్టుకుంటూ

"ఇంటికి వచ్చి... పెద్దలతో..." ఆమె మాటపూర్తి కాకుండానే "ప్లీజ్! కాస్త పెర్సనల్ మేటర్" అన్నాను రిక్వెస్టింగ్‌గా ముఖం పెట్టి ఏమనుకుందో. ఏమో "కేంటీన్‌లో కూర్చుందాం రండి" అంది అది కూడా ఇంత వంతగా చెప్పుకుంటున్నట్లుగా ముఖం చూస్తే తెలుస్తోంది

కానీ ఒక్కటి మాత్రం నిజం అనిపించింది. జ్యోతి చూపుల్ని బట్టి మాటల్ని బట్టి నేను తననే నద్యానని కాని ఆ కృష్ణ!... కోపం రానా

"కూర్చోండి!" చెప్పింది! అంత కూర్చున్నాక.

నాకు ధైర్యం చాలటంలేదు. మర్యాదగా మెల్లగా ఉన్న జ్యోతిని చూస్తున్నాక నేనెంతకీ మాట్లాడకపోవడం చూసి ఆ అమ్మాయే అడిగింది

"ఏదైనా పనుండి ఇటువైపు వచ్చారా?" అంది

"అహ! మీ కోసమే" అన్నాను చటుక్కున జ్యోతి నవ్వింది.

'ఎంత అందమైనది' అనుకున్నాను

"మీ ఇంటి ఎడ్రస్ మర్చిపోయానండీ! కావాలి కాస్త రాసి ఇస్తారా?" ఆ అక్షరాలతో చేతి వ్రాత ఈమెదీ ఒకటో కాదో తేల్చుకుందామని అడిగాను.

"అలాగే, పేపర్ ఉందా?" మర్యాదగా అడిగింది

ముందుగానే రెడీగా ఉంచుకున్న పేపర్ని అందించాను.

"పెన్"

జేబులోనుండి తీసి అందించాను

వ్రాసింది ఎడ్రస్. పూర్తిగా నిరుత్సాహపడిపోయాను. అమ్మ గుద్దినట్లు అదే చేతి వ్రాత మర్చిపోయిన కోపం రెట్టింపుగా తిరిగి వచ్చింది నాకు. ఆవేశం ఆపుకుంటూ అడిగాను "మీకు... మీకు... నన్ను పెళ్ళి చేసుకోవడం ఇష్టమేనా?"

"మీ ఇష్టమైతే నాకేం అభ్యంతరం లేదు ఇంటికి వచ్చి పెద్ద వాళ్ళతో మాట్లాడండి" మెల్లగా అంది.



## పెరుగుతోంది

విజయ్, విద్య పార్కులో కలుసుకున్నారు.

"నీతో తిరిగిన ఫలితం నాలో పెరుగుతోంది", అంది విద్య.

"నీతో తిరిగిన ఫలితం నాకూ పెరుగుతోంది" అన్నాడు విజయ్

"నీకూ పెరుగుతోందా, ఏమిటి?" ఆశ్చర్యంగా అడిగింది విద్య.

"మార్వాడీ దగ్గర అప్పులు కట్టలు..." అన్నాడు విజయ్

-కె సత్యనారాయణమూర్తి, కొంకసముద్రం

"అయితే... అయితే... కృష్ణ సంగతి?" కోపంతో అడిగేశాను

"కృష్ణా?" తెల్లబోతూ అడిగింది.

"అవును! నవ్వు ప్రేమించిన కృష్ణ నీ స్వహస్తాలతో నవ్వు ప్రేమలేఖ వ్రాసిన ఆ కృష్ణ, చెప్పు కృష్ణేమయ్యాడు?" జ్యోతి చేతిని పట్టుకుని కుదపేస్తూ అడిగాను

జ్యోతి తెల్లబోతూ చూస్తోంది నావైపు ఆ అమాయకపు చూపులు నన్ను మరింత వెర్రివాడిని చేస్తున్నాయి. నా నోటివెంట పరుషంగా రాసాగాయి మాటలు.

"మోసం! ప్రేమ ఒకరితో, పెళ్ళి ఒకరితోనా! మనిషి అందంగా ఉండగానే సరికాదు మనసు కూడా అందంగా ఉండాలి సిగ్గులేని..."

విసురుగా లేచింది నా ముందునుంచి జ్యోతి నా మాట పూర్తి కాకుండానే

"మిస్టర్ రవి! ఆపండి. ఏమిటీ మాటలు. ఇది పబ్లిక్ ప్లేస్ అని కూడా మర్చిపోయి ఏమిటా అరుపులు. మర్యాదగా అడిగారు కదాని మాట్లాడడానికి పర్మిషన్ ఇచ్చాను" అప్పటికే ఆ అమ్మాయి కళ్ళల్లో నీళ్ళు. అది చూడగానే నా కోపం పూర్తిగా దిగిపోయింది అయినా నాకు నిజం కావాలి

ఉక్రోషంగా జేబులోనుండి లెటర్ తీసి విసురుగా అందిస్తూ "ఇది మీరు వ్రాసింది కాదూ!" అన్నాను.

ఆత్రంగా విప్పి పూర్తిగా చదివేసింది మరుక్షణలో జ్యోతి ముఖంలో తెలియని ఆనందం.

ఆంధ్రభూమి
సచిత్ర వార పత్రిక
పాఠకులకు శుభవార్త
వచ్చేవారం నుంచి పూర్తి ఆఫ్‌సెట్
16 పేజీలు ఎక్కువ
వెల మామూలే రూ 1-50



## చెప్పాడా ?

"చివరిసారిగా హంతకుడు చనిపోయేముందు ఏమైనా చెప్పాడా?" అడిగాడు ఇన్‌స్పెక్టర్ కానిస్టేబుల్ని

"లేదు సార్..." అన్నాడు కానిస్టేబుల్.

"ఏం? ఎందుకని?" అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"పోయేంతవరకూ అతని భార్య ప్రక్కనే వుంది" అన్నాడు కానిస్టేబుల్.

—జి. శంకర్ బాబు (హైదరాబాదు)

"ఇది మీ కెక్కడ దొరికింది?" నవ్వుతూ కుతూహలంగా అడిగింది

జ్యోతి నవ్వు చూడగానే నాకు మరింత ఒళ్ళు మండింది

"ముందు చెప్పండి ఆ లేఖకి మీకూ ఏవిటి సంబంధం"

"నిజం చెపితే నవ్వలేక పడిపోతారు" అంది నవ్వు ఆపుకుంటూ.

"ఏమిటది?"

"ఇది...ఇది..."

"ఆఁ!..." అన్నాను టెన్షన్‌గా.

"నేను వ్రాసిన కథలోని పేపర్.జెమ్ దొరికినప్పుడల్లా ఏవో కథలు వ్రాసి పత్రికలకి పంపడం అలవాటు అవి అతి జాగ్రత్తగా మళ్ళీ నా దగ్గరకే వచ్చేస్తూంటాయి. అలా వచ్చిన వాటిని మా అమ్మగారు కట్టలు, కట్టలు కాగానే అమ్మేస్తుంటారు మీకు ఈ పేపర్ అలానే దొరికి ఉంటుంది కానీ ఈ ఒక్క కాగితమే దొరకడం వల్ల ఇంత అనర్థం జరిగింది దీని కంటిన్యూయేషన్ పేపర్ కూడా మీకు దొరికి ఉంటే గొడవ ఉండేది కాదు" అంది ఇంకా నవ్వుతూ.

నేను తెల్లబోతూ చూశాను జ్యోతివైపు

"నిజం" అన్నాను సంతోషంగా.

"నిజం"

"అయితే మీరు రచయిత్రికూడా అన్నమాట"

"ఆఁ! తిరగబడిపో రచయిత్రిని" అంది ఇంకా నవ్వుతూ

"మరి కథలో మీ ఎడ్రస్ మీ కరెక్ట్ ఎడ్రస్ ఎందుకిచ్చారు" కాస్త అనుమానంగా అడిగాను.

"ఏముంది! నేను 'విశారద' అనే కలం పేరుతో రాస్తాను. ఎవరి ఎడ్రస్ రాస్తే ఏం గొడవ వస్తుందోనని నాదే రాసేసాను అదే ఇంత గొడవ తెస్తుందని ఊహించలేకపోయాను."

"మీ రచయిత్రులంతా ఇలా తప్పుగానే ఊహిస్తారు" ఉడికిస్తూ అన్నాను.

"కానీ దీనివల్లేగా మనం ఇంత దగ్గరయ్యాం" కొంటెగా నవ్వుతూ అంది

"అవును. థాంక్స్ ఎలాట్. ఇంతకీ ఈ కథ పేరేమిటి పెట్టారు?"

"శృతి తప్పిన రాగం"

"చ... కాదు, శృతి తప్పని రాగం "అని రాయండి, డెఫినిట్‌గా ప్రింట్ అవుతుంది"

"అబ్బా! ఇకనుండి మీ సహకారంతోనయినా మంచి రచయిత్రిగా పేరు తెచ్చుకుంటాను" తృప్తిగా నవ్వుతూ అంది జ్యోతి

నేను పరవశంగా చూశానామెవైపు ✱





